క్లుప్తంగా

నేత్రదానం

కాశిబుగ్గ: వరంగల్ ఓసిటీకి చెందిన చెందిన తోట అండాలు (78) సోమవారం మృతి చెందారు. సమాజ హితం కోరి ఆమె కళ్లను ఎల్వీ.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌కు దానం చేసినట్లు ఆమె భర్త తోట రామయ్య, కుమారులు చంద్రయ్య, నర్సింహరావు తెలిపారు. అండాలు కళ్లను ఆస్పత్రికి చెందిన టెక్నీషియన్ ఎం.రాజేంద్రప్రసాద్ సేకరించారు.

అంజన్న ఆలయంలో సహస్ర విష్ణు పారాయణం



కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీమార్కెట్ ఆవరణలోని దక్షిణముఖ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహిళలు సోమవారం విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ స్వామి ప్రత్యేక పూజలు జరిపించారు. ధనుర్మాసం ముగిసే వరకు ఆలయంలో సహస్రనామ పారాయణం కొనసాగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షుడిగా శ్రీనివాస్



హసన్‌పర్తి: ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన పెద్దమ్మ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు బండి సారంగపాణి, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్, రాష్ట్ర నాయకులు పిట్టల కుమారస్వామి, పెద్దమ్మ నర్సింహారాములు, హసన్‌పర్తి మండల అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రెస్ క్లబ్‌లో సంబురాలు



నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం, ప్రెస్ క్లబ్ సభ్యులకు స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోళ్ల అమర్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు మదన్ మోహన్‌రావు, కొండల్ రావు, బీఆర్.లెనిన్, గడ్డం కేశవమూర్తి, మెండు రవీందర్, కక్కెర్ల అనిల్, గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్, రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐలోనిలో 'కడియం' మొక్కులు

ఐనవోలు : ఇటీవల నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కడియం శ్రీహరి సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో సతీమణితో కలిసి మొక్కులు చెల్లించారు. ఆలయానికి కడియం దంపతులు రాగా ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు, స్వామి వారి శేషవస్త్రాలు అందజేశారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, పీఏసీఎస్ జఫర్‌గఢ్ చైర్మన్ కరుణాకర్, సర్పంచ్ కుమారస్వామి పాల్గొన్నారు.

న్యూ ఇయర్ శుభాకాంక్షల వెల్లువ



హన్మకొండ: సీఎంకు బొకే ఇస్తున్న ఇనుగాల శ్రీధర్



కేటీఆర్‌తో దాస్యం వినయ్‌భాస్కర్, రంజిత్‌రావు



ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన టీఎన్జీఓ సంఘం నాయకులు

హన్మకొండ: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ప్రముఖులు పలువురు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్ ఈఈయూ) -327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్‌కు..

గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు, మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్‌ను గిరిజన విద్యుత్ ఉద్యోగులు కలిశారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని స్వగృహంలో సీతారాంనాయక్‌ను గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్పీడీసీఎల్ శాఖ అధ్యక్షుడు భూక్య వాలునాయక్, కార్యదర్శి అజ్మీర శ్రీరాంనాయక్, లక్ష్మణ్‌నాయక్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భూక్య యాకుబ్, బోనోతు రాజశేఖర్, లావుడ్య శశికాంత్, భూక్య జవహర్, బానోతు దయాకర్, బానోతు వెంకన్న, మూనావత్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన వినయ్‌భాస్కర్

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ కలిశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను వినయ్‌భాస్కర్‌తోపాటు కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు..

టీఎస్ ఆర్టీసీ వరంగల్ -2 డిపో మేనేజర్ సురేష్‌ను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సంఘం నాయకులు సోమవారం కలిశారు. హనుమకొండలోని వరంగల్ -2 డిపోలో మేనేజర్‌కు సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షుడు మారిపల్లి రాంరెడ్డి, సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే నాగరాజు, జంగాకు..

మడికొండ: వర్ధన్నపేట ఎమ్మెల్యే కర్సన్ నాగరాజుకు, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డికి మడికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, వస్కుల శంకర్, శ్రీనివాస్, తండ శివ, కొప్పుల నవీన్‌యాదవ్, అప్పి, మద్దెల క్రాంతి, బిల్ల రవీందర్, బైరి లింగమూర్తి, కుర్ల మోహన్, పల్లపు అర్జున్, రాజు, రవీందర్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు..

హసన్‌పర్తి: మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు బీఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్‌నగర్‌లో రమేష్‌ను సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సునీల్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మణీందర్‌నాథ్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, అటికం రవీందర్, నాయకులు ముత్తినేని రమేష్, చిర్ర రాజేష్, రాము, శ్రవణ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



రమేష్‌కు బొకే అందజేస్తున్న నాయకులు



సీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

అంకితభావంతో పనిచేయాలి

ఖిలా వరంగల్: స్పెషల్ పోలీసులు అంకితభావంతో పనిచేయాలని కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రాంగణంలో ఏసీ వేణుగోపాల్‌రెడ్డి, జయరాం ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ పనితీరును మెరుగు పర్చుకోవాలని సిబ్బందికి సూచించారు. క్రమశిక్షణతో పనిచేస్తే శాఖాపరమైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు శోభన్, పురుషోత్తంరెడ్డి, దయాశీల, రాజ్‌కుమార్, అశోక్, అధికారులు పాల్గొన్నారు.



స్వీట్లు పంపిణీ చేస్తున్న కమాండెంట్ శివప్రసాద్

పేదలకు దుప్పట్లు, చీరల పంపిణీ



కాజీపేట: చీరలు పంపిణీ చేస్తున్న పాస్టర్ కుమార్



ఎమ్మెల్యే నాయినిని సన్మానిస్తున్న క్రైస్తవ పెద్దలు

కాజీపేట: క్రైస్తవుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట 63వ డివిజన్ అంబేడ్కర్ నగర్ కాలనీలోని అల్ఫా ఓమేగా చర్చిలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఆయన ప్రారంభించి పేదలకు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిషప్ జాన్ మార్కండేయ, కార్పొరేటర్లు విజయశ్రీ, జక్కుల రవీందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు సుంచు అశోక్ యాదవ్, ఎండీ.అంకూస్, షేక్ అజ్గర్, డాక్టర్ అనిల్, సమత రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ బాపూజీనగర్‌లోని గ్లోరియస్ జీసస్ గాస్పల్ చర్చిలో నిరుపేద మహిళలకు పాస్టర్ మందకుమార్ సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చర్చి ఆవరణలో మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు.

అంధుల పాఠశాలలో దుప్పట్ల పంపిణీ

రామన్నపేట: వరంగల్ ఆటోనగర్‌లోని లూయిస్ అంధుల పాఠశాలలోని విద్యార్థులకు ఆర్యవైశ్య అఫీషియల్స్, అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులు, వృద్ధులకు అత్యవసర పరిస్థితుల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనుపునూరి వీరన్న, అవోపా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల మదన్‌మోహన్, కృష్ణమోహన్, కార్యవర్గ సభ్యులు త్రిపురాది సదాశివుడు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, బ్రెడ్ల పంపిణీ

కాజీపేట రూరల్: న్యూ ఇయర్‌ను పురస్కరించుకొని రైల్వే కాంట్రాక్టర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో కాజీపేట జంక్షన్‌లో పేదలకు దుప్పట్లు, బ్రెడ్లను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాజీపేట రైల్వే ఏడీఈఎన్ ఎం.కృష్ణమరాజు, ఐఓడబ్ల్యూ విజయ్‌కుమార్, నార్లగిరి రమేష్, దానం, అఫ్జల్, ఇమ్మడి రవి, కిష్టాపర్, దిలీప్, బ్రహ్మం, ప్రవీణ్, రాజేష్, సాయిప్రదీప్, కృష్ణ, సాయి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట: దుప్పట్లు అందిస్తున్న ప్రతినిధులు



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రైల్వే అధికారులు

సామాజిక సేవలో ముందుండాలి

వరంగల్: సామాజిక సేవలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ముందంజలో ఉండాలని ఐవీఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు గట్టు మహేష్‌బాబు సూచించారు. ములుగురోడ్డు సమీపంలోని ఆయన స్వగృహంలో ఐవీఎఫ్ కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఐవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తోనుపునూరి వీరన్న, జిల్లా అధ్యక్షుడు పుల్లూరి మధు, కోశాధికారి రాజేంద్రప్రసాద్, వల్లాల శైలజ, నాగేందర్, ధనుంజయ, అనిత, జగదీశ్వరి, మాధవి పాల్గొన్నారు.

'పద్మశాలి' క్యాలెండర్ ఆవిష్కరణ



మడికొండ: పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను కాజీపేట మండలం మడికొండ గ్రామంలోని పద్మశాలి భవనంలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వంగ రమేష్, నామని కుమారస్వామి, కామిని మల్లేష్, పొట్లబత్తిని లక్ష్మణ్, కన్నె మల్లేశం, సత్యనారాయణ, పోతరాజు ప్రకాష్, సారంగపాణి, వెంకటేశ్వర్లు, రామ్మోహన్ రావు, సదానందం, సభ్యులు పాల్గొన్నారు.

పొదుపుతో ఆర్థికాభివృద్ధి



న్యూశాయంపేట: పొదుపుతో ఆర్థికాభివృద్ధి సాధించి ముందుకు సాగాలని రిటైర్డ్ డీపీఓ, అల్ హస్నత్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ తాజ్‌అహ్మద్ సూచించారు. వరంగల్ మండిబజార్‌లోని సొసైటీ కార్యాలయంలో సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి షబ్బీర్ అహ్మద్‌ఖాన్, ఉపాధ్యక్షుడు మహ్మద్ కరీమ్ సాదిఖ్, ఖాదర్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో సీనియర్ నాయకుడు కోల జనార్దన్ పటేల్ మృతిచెందారు. ఈమేరకు మృతుడి చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోపుచర్ల కిషన్‌రావు, జింకల లక్ష్మణ్‌రావు, కోల రాజేందర్, కోల సురేందర్ పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



హసన్‌పర్తి: అక్షింతలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్



న్యూశాయంపేటలో బాబురావు ..

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం భీమారంలో అయోధ్య రామ మందిర అక్షింతలను సోమవారం పంపిణీ చేశారు. తొలుత అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజిత, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, ఎర్రగట్టు దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాయకంటి సురేష్, కాంగ్రెస్ నాయకులు బూర సారంగపాణి, మార్క రాజు తదితరులు పాల్గొన్నారు.

న్యూశాయంపేటలో..

కాజీపేట అర్బన్: 31వ డివిజన్‌లోని న్యూశాయంపేటలో అయోధ్యలోని శ్రీరాముడి అక్షింతలను బీజేపీ రాష్ట్ర నాయకుడు రామిండ్ల బాబురావు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి అందజేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ సౌజన్యంతో పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు.

కాశిబుగ్గలో..



కాశిబుగ్గలో ఆలయ కమిటీ సభ్యులు..

కాశిబుగ్గ: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను 20వ డివిజన్‌లో రంగనాథస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సెక్రెటరీ రవికుమార్, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ వడిచెర్ల లక్ష్మణ్, తవుటం తిరుమలేష్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుపూర్ సురేష్, కోశాధికారి సమ్మక్క, కూరపాటి రోజా, శ్రీరాముల పుష్పలీల, మంచాల సుజన, కోలా కవిత, మంచాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా అక్షింతల శోభాయాత్ర



రాములోరి అక్షింతలకు స్వాగతం పలుకుతున్న భక్తులు



హసన్‌పర్తిలో..

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేట రంగశాయిపేటలోని రాములోరి గుడికి అయోధ్య రాముడి అక్షింతలు సోమవారం చేరుకున్నాయి. రంగశాయిపేట 21కాలనీస్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో భక్త మండలి నేతృత్వంలో మహిళలు మంగళ హారతులతో స్వాగతించగా అక్షింతలను రంగశాయిపేట రామ మందిరంలోకి స్వాగతించారు. అనంతరం, అక్షింతలతో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నవీన్‌రెడ్డి, సుభాష్‌రావు, రాంబాబు, శ్రీనివాస్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలో అయోధ్య శ్రీరామ మందిర అక్షింతల శోభాయాత్ర సోమవారం వైభవంగా సాగింది. అక్షింతలను ప్రతీ ఇంటికి అందజేయనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. 22వ తేదీన అయోధ్య శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రతీ ఇంటిలో ఐదు దీపాలు వెలిగించాలని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారపల్లి రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు పెద్దమ్మ నర్సింహారాములు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, మార్కండేయ దేవస్థాన చైర్మన్ సట్యూరి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



ఎక్సైజ్ కాలనీలో..

హనుమకొండ ఎక్సైజ్‌కాలనీలో..

హన్మకొండ కల్చరల్: శ్రీరామ పూజిత అక్షింతల వితరణలో భాగంగా హనుమకొండ ఎక్సైజ్‌కాలనీ వేంకటేశ్వరాలయంలో సోమవారం ఉదయం శోభాయాత్ర నిర్వహించారు. అర్చకుడు అనంత శేషరాజన్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీరాముడి చిత్రపటాన్ని, దేవాలయంలోని అక్షింతలను పల్లకీలో ప్రతిష్ఠించి మంగళ హారతులు, కోలాటం వేస్తూ, భజనలతో దేవాలయం నుంచి వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అక్షింతల వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కనులపండువగా అయ్యప్ప పడిపూజ



గోవిందరాజుల గుట్టపై పడిపూజలో భక్తులు



వరంగల్: పడిపూజలో గురుస్వామి శ్రీనివాస్

వరంగల్ చౌరస్తా: వరంగల్‌లోని గోవిందాద్రి కొండపై ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్పస్వామి పడిపూజ, మహా అన్నదాన కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వరయోగుల శ్రీనివాసస్వామి, ఆలయ అర్చకులు వరయోగుల కృష్ణమూర్తి స్వామి, వరయోగుల వేణుమాధవ్, క్రాంతికుమార్, జగన్నాథం, కిరణ్, జగన్నాథం, వేణు, హరీష్, పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకులు గోపాల నవీన్ రాజు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మరిపెల్లి సంజీవ్ కుమార్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ దేవాలయంలో..

వరంగల్: కొత్తవాడలోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మహాపడి, దీపాలంకరణ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి శ్రీనివాస్ మాట్లాడుతూ తన 25వ మాలధారణ సందర్భంగా 25వ పడిపూజ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కంభంపాటి కుమారస్వామి, వెంకటముల్లు, ఆడెపు సదానందం, దామెర సర్వేష్, రాములు, రాజేందర్, రాజమల్లు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్త సేవాశ్రమంలో..

హన్మకొండ కల్చరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వరంగల్ భద్రకాళిరోడ్డులోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప భక్త సేవాశ్రమంలో సోమవారం సేవాశ్రమం నిర్వహకుడు టీఆర్ బాలసుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు గణపతిశర్మ.. అయ్యప్పస్వామికి అభిషేకాలు, విశేష పూజలు, విశేష పుష్పాలంకరణ చేశారు. అనంతరం అయ్యప్ప మాలధారులు, భక్తులకు మహా అన్నప్రసాదాల వితరణ చేశారు.

ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు



హన్మకొండ: దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేస్తున్న అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు అనితారెడ్డి



వరంగల్: పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేస్తున్న అయూబ్



కాశిబుగ్గ: కేక్ కట్ చేస్తున్న టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్

హన్మకొండ: హనుమకొండ సర్క్యూట్‌హౌజ్ రోడ్డులోని స్పందన ఆశ్రమంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర సంబురాలు జరుపుకున్నారు. మానసిక దివ్యాంగ విద్యార్థుల సమక్షంలో విద్యార్థులతో కలిసి సొసైటీ అధ్యక్షురాలు అనితారెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సుచరిత, వసుధ పాల్గొన్నారు.

చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు

వరంగల్: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వరంగల్ నగరంలోని పలు చర్చీల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు జిల్లా మైనారిటీ నాయకుడు మహమ్మద్ అయూబ్ తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు మధు, సురేష్, ప్రేమ్‌కుమార్, నాయకులు జిన్నారం రాజు, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ కాలనీలో..

కాశిబుగ్గ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని 18వ డివిజన్ క్రిస్టియన్‌కాలనీలో సోమవారం నిర్వహించిన వేడుకల్లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వలబోజు మోహన్‌రావు, కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జంగం ప్రభాకర్, గోవర్ధన్, నాగరాజ్, నవీన్, సుధీర్, ప్రవీణ్, అనిల్, ప్రణయ్ పాల్గొన్నారు.



కాశిబుగ్గ శివాలయంలో..

కాశీ విశ్వేశ్వరాలయంలో..

కాశిబుగ్గ: ఆంగ్ల నూతన సంవత్సరం -2024ను పురస్కరించుకొని కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో సోమవారం ఉదయం నుంచి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో గుండేటి నరేంద్ర కుమార్, బయ్యా స్వామి, వెంకటేశ్వర్లు, మౌటం శ్రీను, పోశాలు, డాక్టర్ గోనె జగదీశ్వర్, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, ముచ్చర్ల ప్రభాకర్, బరుపాటి జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల జిల్లాగా ప్రకటించాలి

పరకాల : పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని వ్యాపారస్తుల పిలుపు మేరకు స్థానికులు వాడ వాడలో ప్రతి ఇంటి ఎదుట కొత్త సంవత్సరం వేళ పరకాల అమరధామం ముగ్గు వేశారు. పోరాటాల చరిత్ర కలిగిన పరకాల జిల్లాగా ఏర్పాటుకాకపోవడంతో వ్యాపారాలు పూర్తిగా నష్టపోయి.. అభివృద్ధిలో తీరని అన్యాయం జరుగుతుందని ముగ్గులు వేసిన వ్యాపారస్తుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.